## మూతపడ్డ వాటర్ ఏటీఎం




చందానగర్ సర్కిల్ కార్యాలయం పక్కన మూతపడ్డ వాటర్ ఏటీఎం

కొండాపూర్ : దాహార్తిని తీర్చేందుకు ఎనీ టైం వాటర్ అందించేలా ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎం మూతపడింది. చందానగర్ సర్కిల్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డులో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎం నిర్వహణను గాలికి వదిలేశారు. ఎండలు మండుతున్న తరుణంలో వాటర్ ఏటీఎంలు మూతబడడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ అధికారులు స్పందించి పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలంటూ ప్రజలు కోరుతున్నారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ – రూపాయలు ) ఈ విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకర 35, బీర 38, క్యాబేజీ 10, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 35, ఆలు 24, కీరా 16, దోస 18, సొర 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 80, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడి 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9 :30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# గ్యాస్ ధరల పెంపుపై.. నిరసన సెగలు





జగద్గిరిగుట్ట ఏప్రిల్ 8 : వంటగ్యాస్ సిలిండర్ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతోందని సీపీఐ నాయకులు విమర్శించారు. గ్యాస్ ధర పెంపు, పెట్రోల్‌పై అదనపు ట్యాక్స్ విధింపునకు నిరసనగా మంగళవారం జగద్గిరిగుట్టలో సిలిండర్ల ప్రదర్శన నిర్వహించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతుంటే మనదేశంలో ఉత్పత్తులపై పెంపు ఎందుకని ప్రశ్నించారు. ర్యాలీ తీసి అవుట్ పోస్ట్ చౌరస్తాలో మోడీ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. హిందుత్వం ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ నాయకులను విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ధరలు తగ్గించకుంటే ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేశ్, రాములు, మహిళా సమైక్య ప్రతినిధులు కావ్య, ప్రమీల, జయమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జోస్ ఆలుకాస్ వార్షికోత్సవం




సిటీబ్యూరో, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ) : జోస్ ఆలుకాస్ 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి షోరూంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా నటి షేక్ రఫియా బేగం విచ్చేశారు. నాణ్యతకు, నమ్మకానికి జోస్ ఆలుకాస్ మారుపేరుగా నిలుస్తుందని రఫియా తెలిపారు. సరికొత్త డిజైన్లను అందిస్తున్నందుకు యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. షోరూం మేనేజర్ ఫీస్ మాట్లాడుతూ.. వేడుకల సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి రూ. 75 వేల కొనుగోలుపై గోల్డ్ కాయిన్ ఉచితమని, డైమండ్స్‌పై ప్రతి క్యారెట్‌కు రూ. 15వేల తగ్గింపుతోపాటు, 500 మి.గ్రా. బంగారు నాణెం ఉచితంగా ఇస్తున్నామన్నారు. వెండిపై జీరో వేస్టేజ్, ప్లాటినంపై 7శాతం ప్రత్యేక డిస్కౌంట్‌తో ఆభరణాలను అందిస్తున్నట్లుగా తెలిపారు.

## కారును ఢీకొట్టిన స్వచ్ఛ ఆటోడ్రైవర్



స్వచ్ఛ ఆటోడ్రైవర్‌ను పక్కకు తీసుకు వెళ్తున్న స్థానికులు

దుండిగల్ : మద్యం సేవించిన స్వచ్ఛ ఆటో డ్రైవర్ ఎదురుగా వస్తున్న కారుని ఢీకొట్టాడు. ఈ ఘటన బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం హాస్టల్ ఎదుట ఉన్న వాటర్ ట్యాంకు వద్ద చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..మంగళవారం సాయంత్రం స్వచ్ఛ ఆటో (టీఎస్ 08, యు హెచ్ 6182) బాచుపల్లి డబుల్ బెడ్ బెడ్ రూం ఇండ్ల సముదాయం నుంచి (వీఎన్ఆర్) విజ్ఞాన జ్యోతి కళాశాల వైపు వెళుతూ ఎదురుగా వస్తున్న కారును సైడ్ నుంచి ఢీ కొట్టాడు. ఘటనలో కారు ఒకపక్క దెబ్బతినగా ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

అయితే వచ్చే ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఉండడాన్ని గమనించిన స్థానికులు అతనిని కిందికి దింపి పరిశీలించగా, కనీసం తన పేరు చెప్పలేని స్థితిలో తూగుతుండడం చూసి మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అవసరమా అని చర్చించుకున్నారు. అయితే మద్యం మత్తులో ఉన్న అతనికి ఏమైనా గాయాలు తగిలి ఉంటాయేమోనని భావించి ప్రమాదానికి గురైన కారులోనే చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు.

## ఎర్లీబర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



తమ ఆస్తి పన్ను చెక్కును మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ అందజేస్తున్న వెల్కమ్ కంపెనీ ప్రతినిధులు

దుండిగల్, ఏప్రిల్ 8 : ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఎర్లీబర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ అన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్లో భాగంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఈ నెల 30 లోపు చెల్లించి పన్ను మొత్తంలో 5 శాతం డిస్కౌంట్ చేసి రిబేటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించినారు. కాగా ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్‌లో భాగంగా బౌరంపేట్ వార్డు నందు వైజాగ్ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం రూ. 11,45, 214 చెల్లించగా, బహదూర్‌పల్లి వార్డ్‌లోని ఆహ్లాద కంపెనీ యాజమాన్యం రూ. 4,59,564 చెల్లించింది. అదే విధంగా గౌరీ ఆశ్రమం యాజమాన్యం రూ.1.16 లక్షలు, డీ. పోచంపల్లి లోని వెల్కమ్ కంపెనీ యాజమాన్యం రూ. 3,53, 958 చెల్లించినట్లు తెలిపారు. ఈ సదవకాశం ఏప్రిల్ 30వ తారీకు వరకు ఉంటుందని గృహ యాజమాను దారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ బి.ప్రభాకర్, బిల్ కలెక్టర్స్ , వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారమే లక్ష్యం



తెనుగు బస్తీలో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్

బాలానగర్ : సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం తెనుగు బస్తీలో అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రోడ్డు వేయాలని, వీధిలైట్లు వెలగడం లేదని కార్పొరేటర్‌కు స్థానికులు తెలిపారు. అన్ని కాలనీలు, బస్తీల్లో పాదయాత్రలు చేపట్టి సమస్యలు తెలుసుకుంటున్నామన్నా రు. దెబ్బతిన్న ప్రాంతాల్లో రోడ్డు వేయాలని, వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా కొత్త లైట్లు వే యాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కంచు స్వామి, కంచి పాండు, శ్యామ్ గౌడ్, రామగౌడ్, కోట సు రేశ్, కోటకమల్, కోట కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని రాంపల్లి కేజీఆర్ సంస్థల చైర్మన్ కె. గోవింద రెడ్డి,డైరెక్టర్ ప్రొఫెసర్ పి. వి. రమణారావు పేర్కొన్నారు.రాంపల్లిలోని కేజీఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్‌వైస్ ప్రెసిడెంట్ పి రామారావు, మానవ వనరుల అభివృద్ధి శాఖ హెడ్ హేమచందర్ బృం దం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి, ఆఫర్ లెటర్లుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి గారు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు చేయూత



**నేరేడ్‌మెట్ :** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో కరెంట్ షాక్‌తో ఇల్లు కాలిపోయి రోడ్డు పాలైన రాజు, బాలమణి దంపతులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మంగళవారం వారికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పనులు సకాలంలో పూర్తిచేయాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహాబేగం

అల్లాపూర్ : అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కార్పొరేటర్ సబిహాబేగం అధికారులను ఆదేశించారు. మంగళవారం సర్దార్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అలాగే రోడ్లు వేసిన తర్వాత నీటితో సక్రమంగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ హమీద్, రాంబాబు, మల్లేశ్, షాహిద్ పాల్గొన్నారు.



## వాహనాల వేలం

బాలానగర్, ఏప్రిల్ 8 : ఎన్‌డీపీఎస్ కేసుల్లో పట్టుబడిన 21 వాహనాలకు బాలానగర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వేణుకుమార్ నిర్వహించిన వేలం పాటకు మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ హాజరయ్యారు. 21 వాహనాలకు 17 వాహనాలను వేలం ద్వారా కొనుగోలు చేశారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిర్ణయించిన ధర రూ.93,100 కాగా వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.2,40,600 ఆదాయం సమకూరింది. జీఎస్టీ రూ.43, 308తో కలిపి రూ. 2, 83, ,908 ,ఆదాయం, సమకూరిందని సీఐ తెలిపారు.

## సిందూర అలంకరణ పూజ



పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, ఏప్రిల్ 8 : మియాపూర్ విలేజ్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 108 కలశాలతో అభిషేకం, సిందూర అలంకరణ పూజ చేశారు. ఆలయ కమిటీ సభ్యులతో కలసి మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామచందర్ ముదిరాజ్, ఓంప్రకాశ్ గౌడ్, వెంకటేశ్ గౌడ్, వీరేందర్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, సురేశ్ ముదిరాజ్, రామచందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సతీశ్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ మృతి



శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఖాజాగూడకు చెందిన మాజీ బీఆర్ఎస్ నాయకుడు కొమరగౌని శంకర్‌గౌడ్ అలియాస్ శంకర్ పహిల్వాన్ (71) స్వర్గస్తులయ్యారు. కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం మరింత క్షీణించడంతో గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ దవాఖానకు మంగళవారం కుటుంబ సభ్యులు తరలించారు. కాగా చికిత్స పొందుతూ శంకర్ గౌడ్ మృతి చెందారని వైద్యులు ప్రకటించారు. శంకర్‌గౌడ్ బీఆర్ఎస్ నాయకుడిగా, మలిదశ నాయకుడిగా విశేష సేవలందించారు. స్వగ్రామంలో అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



అల్లాపూర్ : డ్యూటీకి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన అల్లాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అస్సాం, లక్కీమ్‌పూర్ చెందిన దివ్యజ్యోతి సింగ్, ప్రియాంక నియోగ్ దంపతులు. గతేడాది నవంబర్‌లో ప్రేమ వివాహం చేసుకుని బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ అల్లాపూర్ పరిధి కె.ఎస్.నగర్‌లో నివాసం ఉంటున్నారు.రోజులాగే శనివారం ఉదయం డ్యూటీ కి వెళిన జ్యోతిసింగ్ తిరిగి ఇంటికి రాలేదు. భర్త ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన ప్రియాంక నియోగ్ స్థానికుల సహాయంతో చుట్టుపక్కల వెతికిన ఫలితం దక్కలేదు. దీంతో మంగళవారం సాయంత్రం అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

# అవకతవకలపై విచారణ జరపండి



జేఎన్టీయూహెచ్‌లో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 8: జేఎన్టీయూహెచ్ వర్సిటీ పరీక్షల విభాగం ఉన్నతాధికారులపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని, హోల్డ్‌లో ఉంచిన ఒరిజినల్ డిగ్రీని విద్యార్థికి ఇవ్వమని ఆదేశించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు కోరారు. మంగళవారం వర్సిటీలో మీడియాతో వారు మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులే పరమావధి, విద్యార్థుల భవిష్యత్ అని, విద్యార్థులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు పనిచేస్తాయని చెబుతుంటే.. యూనివర్సిటీలో వైస్ చాన్స్‌లర్ మాత్రం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో జరిగిన అవకతవకలపై ప్రాథమిక విచారణ చేసి.. అందుకు బాధ్యులైన ప్రొఫెసర్ నాగరత్నంను బాధ్యతల నుంచి తప్పించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌లను బెదిరించి.. మళ్లీ నాగరత్నంను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా నియమించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

### డేటా బేస్‌లో మార్పులు జరిగిన విషయం వాస్తవం కాదా..

కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పాస్‌వర్డ్ సహాయంతో డేటా బేస్‌లో మార్పులు జరిగిన విషయం వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. ఇద్దరు విద్యార్థులకు గ్రేస్ మార్కులకు అనుగుణంగా మార్కులను ఎడిట్ చేసిన విషయం వాస్తవమని దీనిపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఒక విద్యార్థికి ఒక సబ్జెక్టులో జీరో మార్కులు వస్తే దాన్ని 14 గా డేటా బేస్‌లో మార్పులు చేయడం వాస్తవం కాదా అని, మరొక విద్యార్థికి మూడు సబ్జెక్టులలో 0.. మార్కులకు 18, 17, 18 గా డేటా బేస్‌లో మార్పులు చేయడం వాస్తవం కాదా అని, 2024 జూన్ లో జరిగినటువంటి ఈ ఘటన ఎవరి మెప్పు కోసం జరిగిందో చెప్పాలన్నారు. ఆనాటి విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి ఉపకులపతి బుర్ర వెంకటేశం పాత్ర ఉందా అనే విషయంపై నిజ నిరూపణ చేయాల్సి ఉందన్నారు. ఎవరి మెప్పు కొరకు విశ్వవిద్యాలయం అధికారులు డేటాబేస్‌లో మార్పులకు ఆదేశించారో చెప్పాలన్నారు.

### విశ్వవిద్యాలయం ప్రతిష్ట మసకబారుతున్నది..

జేఎన్టీయూహెచ్ వర్సిటీలో ఇలాంటి ఘటనలతో ప్రతిష్ట మసకబారుతుందని అధికారులు ఒక కమిటీ వేసి విచారణ జరిపిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగిందని నేటికీ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. కేవలం తీన్మార్ మల్లన్న బీసీ మహిళకు, బీసీ ప్రొఫెసర్‌కు మద్దతు ఇచ్చారని ఒక గిరిజన మహిళను విధుల్లో నుంచి తొలగించడం దారుణం అన్నారు. ఇట్టి విషయంపై ఉపకులపతి పునరాలోచన చేయాలని కోరారు. గిరిజన కుటుంబం నుంచి వచ్చిన మహిళా ప్రొఫెసర్ ఈ స్థాయికి రావడానికి 25 ఏండ్లు పట్టిందని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌లు ఇద్దరు విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ జరిపి నిజమైన దోషులు ఎవరనేది బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఆ ఇద్దరు విద్యార్థులలో ఒక విద్యార్థి ఒరిజినల్ డిగ్రీని హోల్డ్ లో ఉంచమని ఎగ్జామినేషన్స్ ఉన్నతాధికారులు చెప్పినప్పటికీ.. ఎవరి సూచనలకు అనుగుణంగా సంబంధిత ఉద్యోగులు ఆయా ఒడిని అప్లై చేసుకోవడానికి యాక్సెస్ ఇచ్చారో చెప్పాలన్నారు. వారి కాల్ డేటాను పరిశీలించి విచారణ చేయాలని, ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో జరుగుతున్న అవకతవగలపై స్పష్టత ఇవ్వాలని, ఎగ్జామినేషన్ ఫలితాల ప్రక్రియ పై నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శివ, బ్రహ్మం, కృష్ణ, ప్రసాద్, అర్జున్ పాల్గొన్నారు.

## సైబర్ మోసం జరిగితే.. 1930కు ఫిర్యాదు చేయండి

### అప్రమత్తంగా ఉండాలి



సైబర్ మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ అన్నారు. అత్యాశకు పోయి ఉన్నది పోగొట్టుకోకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బులు ఎప్పుడు ఎవరికీ ఉరికే రావని ఇది ప్రజలు గుర్తించి మెదులుకోవాలని ఆయన సూచించారు.

జీడిమెట్ల, ఏప్రిల్ 8 : సైబర్ క్రైం కేసుల్లో ముగ్గురు డబ్బులు పొగొట్టుకుని 1930 కి ఫిర్యాదు చేస్తే పోలీసుల సహకారంతో పొగొట్టుకున్న డబ్బును తిరిగి రాబట్టుకున్నారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పీఎస్ పరిధిలో నివాసం ఉంటున్న రంగనాయకి విదేశాల్లో ఉంటున్న ఆమె సోదరుడి వాట్సాప్ నంబర్ ద్వారా అత్యవసరంగా డబ్బు కావాలంటూ మేసేజ్ వచ్చింది. నిజమే అని నమ్మిన ఆమె వారు ఇచ్చిన నంబర్‌కు రూ.99,800 పంపించింది. తర్వాత ఆమె సోదరుడి కాల్ చేసి అడుగగా.. నేను కాదంటూ చెప్పగా వారు 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసుల చొరవతో రూ.99,800 తిరిగి పొందారు.

### మరో కేసులో..

టెక్రామ్ బంజార్ ఆన్‌లైన్ ద్వారా క్రిప్టో కరెన్సీ కోసం రూ.87,600 చెల్లించారు. 24 గంటలు గడిచినప్పటికి అతనికి క్రిప్టో కరెన్సీ రాలేదు. సదరు నంబర్‌కు కాల్ చేయగా సమాధానం రాకపోగా మోసపోయానని గ్రహించి 1930కి కాల్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతనికి రూ.82,131 తిరిగి రప్పించగలిగారు.

### లక్కీ లాటరీ గెలుచుకున్నారంటూ..

జితేంద్ర కుమార్ పాత్రోకు గుర్తు తెలియని నంబర్ నుంచి లక్కీ లాటరీ గెలుచుకున్నారంటూ మెసేజ్ వచ్చింది. ఫోన్ నంబర్ ద్వారా వచ్చిన లింకును క్లిక్ చేయగా ఓటీపీ రాకుండానే 1.5 లక్షలు గూగుల్ పే నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. మోసపోయానని గ్రహించిన సదరు వ్యక్తి 1930 ద్వారా ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నేషనల్ సైబర్ క్రైం రిపోర్ట్ పోర్టల్ ద్వారా తిరిగి రూ.1.45 లక్షలు ఇప్పించారు.

## కాంగ్రెస్ నాయకుడి అసభ్య ప్రవర్తన

కేపీహెచ్‌బీ కాలనీ : కాంగ్రెస్ యువ నాయకుడు గాదే శివచౌదరి.. మహిళా కాంగ్రెస్ నాయకులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని.. పలువురు కాంగ్రెస్ నాయకులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అనుచరుడుగా కొనసాగుతున్న శివచౌదరి.. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడంతో వివాదం మొదలైంది. సీనియర్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొ ని.. యువ నాయకుడు చేసిన పనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేశ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి సస్పెండ్ చేయాలని కోరినట్లు తెలిసింది. గతంలో అసభ్యకరంగా ప్రవర్తించాడని, అక్రమ దందాలు నడుపుతున్నాడని, పార్టీకి నష్టం కలుగుతుందని ఫిర్యాదు చేశారని తెలిసింది. కాంగ్రెస్ నాయకుడు గోపాల్ చౌదరి, పలువురు సీనియర్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి.. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ రాజశేఖర్ రెడ్డిని వివరణ కోరగా.. కాంగ్రెస్ నాయకుడు శివచౌదరిపై.. పలువురు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

**DISSOLUTION OF THE PARTNERSHIP DEED**

**Firm Name: M/s. PS Cheese, Regd. No: 3956/2022, Dissolution Date: 17/03/2025** at RO Ranga Reddy Registrar of Firms, all the Four Partner have decided to close the Business. If any complaints raised regarding this, please Contact: **9059158923.**

**PUBLIC NOTICE**

Public and institutions are hereby informed that my client is intending to purchase the property comprising of Flat admeasuring 318.66 Sq.Meters equivalent to 3430 Sq.Ft. of super built-up area including common areas bearing Apartment Flat No. 2502 on 25th Floor in **Block No. G Tower No. V along with 03 Car Parkings (bearing Nos. 120, 121 & 122 in Basement-H)** in the High-Rise Multi-Storied Residential Apartment Complex known as **'MY HOME BHOOJA'** situated at Hyderabad Knowledge City, Raidurg Panmakta Village, Serilingampally Mandal, Ranga Reddy District, Telangana State together with the undivided share of Land 47.88 Sq.Meters, equivalent to 57.27 Sq.yds. and have paid considerable amount towards part sale consideration.

Any objections/claims in respect of the said property may meet the undersigned with relevant documents, within 7 days from the date of publication of this notice at the following address with prior appointment, failing which, it is deemed there are no objections or claims in respect of the said property and my client shall be at liberty to proceed with any transaction pertaining to the said property.

**Sd/- D.NAGARAJU, Advocate**
Office H.No.3-125/89/41/1,
Shivapuri Colony, Boduppal,
Lane Opp to: Bammok Shankariah
Convention, Hyderabad-500 092,
**Cell: 90320 88088.**